RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 307 | శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## టార్గెట్లు కాదు..

# భద్రతే ముఖ్యం

### : బ్యాంకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు

'జీరో మూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని బ్యాంకులకు ఆదేశం

అకౌంట్ల సంఖ్య కన్నా పౌర భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచన

మోసాలకు సహకరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిక

విదేశాల కేంద్రంగా సైబర్ మోసాలు.. బ్యాంకు అధికారుల పాత్రపై సీపీ ఆందోళన



## యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళతాం- నితిన్ నబీన్

**-ఇప్పటికే మిషన్ 2027 పేరుతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సమాజ్‌వాదీ పార్టీ**

వచ్చే ఏడాది జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు? అనే ప్రశ్నకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. యోగి నాయకత్వంలోనే ఎన్నికల రణక్షేత్రంలోకి వెళతామని ఆయన స్పష్టం చేశారు. "యూపీలో యోగి ఆదిత్యనాథే మా ముఖచిత్రం. ప్రస్తుతం ఆయన నాయకత్వంలోనే ప్రభుత్వం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే మా సారథి" అని అన్నారు. 2017, 2022 విజయాల తర్వాత 2027లో కూడా ఘనవిజయం సాధించి యూపీలో బీజేపీ హ్యాట్రిక్ సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు నేరాలకు నిలయంగా ఉన్న యూపీ, ఇప్పుడు ఎక్స్‌ప్రెస్ వేలు, శాంతిభద్రతలు, పారిశ్రామికాభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పేర్కొన్నారు. మోదీ-యోగి 'డబుల్ ఇంజిన్' సర్కార్



చేసిన పనులే తమకు వచ్చే ఎన్నికల్లో ఓట్లు తెస్తాయని చెప్పారు. మరోవైపు, అఖిలేశ్ యాదవ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే 'మిషన్ 2027' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో బీజేపీ ముందస్తుగానే తన సేనానిని ప్రకటించి వ్యూహాత్మకంగా అడుగు వేసింది.

## మే 4వ తేదీ బెంగాల్‌లో మార్పునకు నాంది

### టీఎంసీకి వ్యతిరేకంగా మహిళలు, యువత పోరాటం ప్రారంభించారని వ్యాఖ్యలు



పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దండెత్తింది బీజేపీ కాదని... రాష్ట్రంలోని మహిళలు, యువతే చురుకైన పోరాటాన్ని ప్రారంభించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గురువారం 152 నియోజకవర్గాల్లో జరిగిన తొలిదశ అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన అధిక ఓటింగ్ శాతమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

## తమిళనాడు,బెంగాల్‌లో ముగిసిన పోలింగ్...

## రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు

**తమిళనాడులో 82.24%, బెంగాల్‌లో 89.93% ఓటింగ్**

**కన్యాకుమారిలో పడవల్లో డ్యామ్ దాటి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న గిరిజనులు**

**2021 ఎన్నికల నాటి పోలింగ్ శాతాన్ని అధిగమించిన రెండు రాష్ట్రాలు**

**డీఎంకే కూటమి 200కు పైగా సీట్లు గెలుస్తుందని ఎండీఎంకే నేత వైగో ధీమా**

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇవాళ తమిళనాడులో మొత్తం 234 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరగ్గా, పశ్చిమ బెంగాల్ లో 152 స్థానాల్లో తొలి విడత పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ప్రజలు, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారీ ఉత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల సంఘం అంచనాల ప్రకారం, సాయంత్రం 5 గంటలకే పశ్చిమ బెంగాల్‌లో 89.93



శాతం, తమిళనాడులో 82.24 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 82 శాతం, 74 శాతం కంటే గణనీయంగా అధికం కావడం గమనార్హం.

## అమరావతి పనులకు మళ్లీ ఊపు..

### కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు

-ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 60వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం

-హరిత, నీలి నగరంగా అమరావతిని నిర్మిస్తామని తెలిపిన సీఎం

-కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ఆదేశం


-ఏపీలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం పెరిగిందన్న ముఖ్యమంత్రి




ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 60వ సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పురపాలక, సీఆర్డీఏ, ఆర్థిక, అటవీ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని నిర్మాణానికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై ఈ సమావేశంలో చర్చించారు

## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా సీజే..

### జస్టిస్ లిసా గిల్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు





## కాళేశ్వరం కేసులో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్

**-కేసీఆర్, హరీశ్ లపై చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు**

**-హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం**

**-ఇప్పటికే పిటిషన్ సిద్ధం చేసినట్టు సమాచారం**

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, హరీశ్ రావు తదితరులపై తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించింది. హైకోర్టు తీర్పులోని లోపాలను ఎత్తిచూపుతూ, ప్రాజెక్టులో జరిగిన అసలు అవకతవకలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తి చేసి, పిటిషన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. విచారణలో నిబంధనలు పాటించలేదని, ముందస్తు నోటీసులు ఇవ్వలేదని అభిప్రాయపడుతూ హైకోర్టు.. కేసీఆర్, హరీశ్ రావు, స్మితా సబర్వాల్ వంటి వారికి ఊరటనిచ్చింది. అయితే, ప్రాజెక్టు వైఫల్యాలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. సుప్రీంకోర్టులో ఈ కేసు ఎలాంటి మలుపు తిరుగుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది.



# టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం:

సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని, 'జీరో మ్యూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 45 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు చెందిన 75 మంది సీనియర్ అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల నుంచి దోచుకున్న డబ్బును మళ్లించేందుకు వాడే 'మ్యూల్ అకౌంట్ల'ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.

ఇటీవల హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ఆక్టోపస్'లో భాగంగా మ్యూల్ అకౌంట్లు తెరిచేందుకు కొందరు బ్యాంకు అధికారులు సైబర్ నేరగాళ్లకు సహకరించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ బ్యాంకు అధికారులతో నేరుగా మాట్లాడారు. అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ & సిట్) ఎం. శ్రీనివాసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... "బ్యాంకు బ్రాంచ్‌లు కొత్త ఖాతాలు తెరిచే టార్గెట్లపై కాకుండా, పౌరుల భద్రత, సంస్థాగత సమగ్రతపై దృష్టి పెట్టాలి. దీనికోసం 'ట్విన్-ఛాలెంజ్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. 'జీరో సైబర్ క్రైమ్ బాధితులు', 'జీరో మ్యూల్ అకౌంట్లు' అనే అంశాలను బ్రాంచ్‌ల పనితీరుకు కొలమానంగా (ఖా×ం) తీసుకోవాలి. ఖాతాల సంఖ్యను పనితీరుకు ప్రామాణికంగా చూడొద్దు" అని సూచించారు.

సైబర్ మోసాలకు సంబంధించి తమ సంస్థలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటించాలని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారికి జాతీయ హెల్ప్‌లైన్ (1930), సైబర్‌క్రైమ్ పోర్టల్ (ఏఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ) గురించి తెలియజేయాలని ఆదేశించారు. మోసపూరిత ఖాతాలు తెరవడంలో పాలుపంచుకున్న కేవైసీ వెరిఫైయర్లపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, అలాంటి ఉద్యోగులను బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం నుంచే బ్లాక్‌లిస్ట్ చేయాలని అన్నారు. 'మ్యూల్ హంటర్' వంటి అధునాతన టెక్నాలజీని ఉపయోగించి మోసాలను గుర్తించాలని సూచించారు.

కంబోడియా, వియత్నాం, యూఏఈ వంటి దేశాల నుంచి సైబర్ ముఠాలు పనిచేస్తున్నాయని, అవి భారతీయ మధ్యవర్తుల ద్వారా బ్యాంకు అధికారులతో కుమ్మక్కై మ్యూల్ అకౌంట్లను తెరిచి, నిధులను తరలిస్తున్నాయని సజ్జనార్ వివరించారు. ఈ నెట్‌వర్క్‌లను ఛేదించడంలో బ్యాంకుల సహకారం అత్యంత కీలకమని ఆయన తెలిపారు.

## తమిళనాడు, బెంగాల్‌లో ముగిసిన పోలింగ్...

ఎన్నికలకు ముందు తీవ్ర వివాదానికి దారితీసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డ్రైవ్ ప్రభావం ఏమాత్రం కనిపించకపోగా, పోలింగ్ శాతం ఊహించని స్థాయికి చేరడం విశేషం.తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ, నామ్ తమిళర్ కట్చి (ఎన్‌టీకే), తమిళగ వెట్రి కళగం (టీవీకే) మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. చెన్నైలో పోలింగ్ చివరి గంటలో, ఓటర్లు తమ హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఏఐఏడీఎంకే అభ్యర్థి డి. జయకుమార్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ వంటి ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఈ ఎన్నికల్లో కన్యాకుమారి జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తి వెల్లివిరిసింది. రోడ్డు సౌకర్యం లేని మారుమూల కొండ ప్రాంతాలకు చెందిన 'కని' గిరిజన తెగ ప్రజలు, పెచిపారై డ్యామ్‌లో పడవలపై ప్రయాణించి వచ్చి మరీ ఓటు వేశారు. డ్యామ్‌లో నీటిమట్టం ఎక్కువగా ఉండటంతో, జిల్లా యంత్రాంగం లైఫ్ జాకెట్లతో కూడిన మూడు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించింది. మరోవైపు, డీఎంకే కూటమి 200కు పైగా స్థానాల్లో గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ఎండీఎంకే నేత వైగో ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా, పశ్చిమ బెంగాల్‌లో తొలి విడతలో భాగంగా 16 జిల్లాల పరిధిలోని 152 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉత్తర బెంగాల్‌లోని కూచ్ బెహార్, డార్జిలింగ్, జల్‌పాయ్‌గురి, దక్షిణ బెంగాల్‌లోని ముర్షిదాబాద్, పురులియా, బంకురా వంటి జిల్లాల్లో ఓటర్లు భారీగా తరలివచ్చారు. మిగిలిన 142 నియోజకవర్గాలకు రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఫలితాలు రెండు రాష్ట్రాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో చేరాలి

**ఆర్.ఆర్. లేబర్ కాలనీలో అవగాహన ర్యాలీ.. తల్లిదండ్రులకు హెడ్‌మాస్టర్ పిలుపు**

**ఆదోని, డివిజన్ ఇంచార్జి -**

బడి ఈడు వచ్చిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆర్.ఆర్. లేబర్ కాలనీ ప్రాంతంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ప్రతి బాలబాలికకు హక్కు మాత్రమే కాకుండా వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వినియోగించుకుని పిల్లలను చదివించాలన్నారు. విద్య ద్వారా పిల్లలలో నైపుణ్యాలు, విలువలు పెంపొందుతాయని, సమాజ అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి సమీప పాఠశాలలో వెంటనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిడ్డా రెడ్డి, వీరచంద్ర యాదవ్, నిర్మల, మధుసూదన్, రామకృష్ణ, తులసి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరాధన గురుపూజ మహోత్సవాల సందర్భంగా అధికారులకు శిక్షణ...

**బ్రహ్మంగారివ**

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన గురుపూజ మహోత్సవాలకు వచ్చేటటువంటి భక్తులకు ఏర్పాట్ల గురించి ఎంపీడీవో కార్యాలయం నందు కోఆర్డినేట్ మీటింగ్ లో ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, వివిధ కమ్యూనిటీ కి చెందిన అన్న సత్రాల మేనేజర్ లు ఎక్సైజ్ శాఖ, తాగునీటి వ్యవస్థ, పత్రికా విలేకరులు, విద్యాశాఖ అధికారులు , బస్సు సౌకర్యం కోసం డిపో మేనేజర్లు, ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీపీ, మరియు మఠం మేనేజరు పాల్గొనడం జరిగింది







## ఘనంగా శ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

**-వేడుకల్లో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ**

ఆదోని,

భగీరథ మహర్షి జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కర్నూలులోని కలెక్టర్ కార్యాలయం సునయన ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యాంబాబు పాల్గొన్నారు. మహర్షి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ భగీరథ మహర్షి చేసిన తపస్సు, కృషి ఫలితంగా గంగానది భూమికి వచ్చిన గొప్ప చరిత్రను స్మరించుకోవాలని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే తపనతో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.కార్యక్రమంలో ఉప్పర సాగర రాష్ట్ర చైర్మన్ వెంకటరమణప్ప, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, బొందిలి చైర్మన్ విక్రమ్ సింహ, ఉప్పర సాగర డైరెక్టర్ ఎల్.వి. ప్రసాద్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి, జిల్లా ఉప్పర సాగర అధ్యక్షుడు గోపాల్ తదితరులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం..

ఇప్పటికే ఉన్న వారిని గుర్తించి పంపించివేస్తామని స్పష్టం చేశారు. స్థానిక యువతకు దక్కాల్సిన రేషన్, ఉద్యోగాలను ఈ అక్రమ వలసదారులు లాగేసుకుంటున్నారని, ఇది రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఆటంకమని ఆరోపించారు.మీరు వేసే ఓటు కేవలం ఒక ఎమ్మెల్యే కోసమే కాదని, అక్రమ చొరబాటుదారుల నుంచి బెంగాల్ విముక్తి కోసం కూడా అని పేర్కొన్నారు. మే 5వ తేదీతో 'దీదీ' పాలన ముగుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి తొలి దశ (152 స్థానాలు) పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికే దాదాపు 89 శాతానికి పైగా భారీ ఓటింగ్ నమోదైంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.

## అమరావతి పనులకు మళ్లీ ఊపు..

. అమరావతిని ప్రపంచంలోనే ఓ అత్యుత్తమ హరిత, నీలి (గ్రీన్ అండ్ బ్లూ) నగరంగా, నివాసయోగ్యమైన (లివబుల్) నగరంగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలకు అమరావతి నగరం నిలయంగా మారుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. బిట్స్ పిలాని వంటి క్యాంపస్‌ల ఏర్పాటుతో ఇది కీలకమైన విద్యా కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు మళ్లీ విశ్వాసం కలిగిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే రెన్యూ ఎనర్జీ వంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తి కోసం అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.రాజధాని నగరాన్ని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే వంతెనను అత్యంత ఆకర్షణీయంగా, ఓ ఐకానిక్ నిర్మాణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## మే 4వ తేదీ బెంగాల్‌లో మార్పునకు నాంది

బెంగాల్ లో సాయంత్రం 5 గంటల సమయానికి 89.93 శాతం ఓటింగ్ నమోదైంది. రెండో దశ ఎన్నికలు ఏప్రిల్ 29న జరగనున్న నేపథ్యంలో, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మధురాపూర్‌లో నిర్వహించిన ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు.తీవ్రమైన ఎండను కూడా లెక్కచేయకుండా ఓటర్లు పోటెత్తడం చూస్తుంటే, మే 4వ తేదీ కేవలం ఫలితాల రోజు మాత్రమే కాదని, పశ్చిమ బెంగాల్‌లో మార్పునకు నాంది పలికే రోజని రుజువు చేస్తోందని మోదీ పేర్కొన్నారు. "ఈరోజు ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, ముఖ్యంగా మహిళలు, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతలో కనిపించిన ఆసక్తి, తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిజమైన పోరాటాన్ని ప్రారంభించింది వారేనని నిరూపించింది" అని ఆయన వివరించారు.ఇటీవల లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ చట్ట సవరణను అడ్డుకోవడంలో తృణమూల్ కాంగ్రెస్ పోషించిన పాత్రతో ఆ పార్టీ అసలు స్వరూపం రాష్ట్రంలోని మహిళలకు అర్థమైందని మోదీ అన్నారు. "లోక్‌సభలో జరిగిన పరిణామాలతో తృణమూల్, ఇతర ప్రతిపక్ష పార్టీల మహిళా వ్యతిరేక వైఖరి బయటపడింది. అందుకే ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని బెంగాల్ మహిళలు నిర్ణయించుకున్నారు. మహిళా సాధికారతకు అడ్డంకిగా నిలిచినందుకు ఈసారి తృణమూల్‌ను వారు కచ్చితంగా శిక్షిస్తారు. బెంగాల్ కాళీమాత, దుర్గామాత వెలసిన నేల. కానీ తృణమూల్ పాలనలో ఇక్కడ మహిళలకు భద్రత లేదు. కాబట్టి మీ ఓటు అన్నింటినీ మారుస్తుంది. ఇకపై అన్యాయాన్ని సహించవద్దు" అని ఆయన పిలుపునిచ్చారు.పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు మే 4వ తేదీ గడువు తేదీ అవుతుందని మోదీ జోస్యం చెప్పారు. అవినీతి, దోపిడీ, హింస, మహిళలపై నేరాలతో నిండిన చీకటి రోజులు ఆ రోజుతో ముగిసిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత, అక్రమ చొరబాట్ల విషయంలో శూన్య సహన విధానాన్ని అవలంబిస్తామని స్పష్టం చేశారు."దక్షిణ 24 పరగణాల జిల్లాలో స్థానిక మత్స్యకారుల హక్కుల వాటాను అక్రమ చొరబాటుదారులు లాక్కుంటున్నారు. కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం తమ ఓట్ల కోసం అక్రమ చొరబాట్లను కొనసాగించాలని కోరుకుంటోంది. అక్రమ చొరబాటుదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నా తృణమూల్ వ్యతిరేకిస్తోంది" అని ప్రధాని ఆరోపించారు.

## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా సీజే..

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ నియమితులయ్యారు. ఈ చరిత్రాత్మక నియామకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. జస్టిస్ లిసా గిల్‌కు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ నియామకం ఒక చరిత్రాత్మక మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.జస్టిస్ లిసా గిల్ తన సుదీర్ఘ న్యాయవాద వృత్తిలో విశిష్టమైన, ఆదర్శవంతమైన సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ చట్టాలకు సంబంధించిన అనేక కేసులను ఆమె నైపుణ్యంగా వాదించారని గుర్తు చేశారు. న్యాయం పట్ల ఆమెకున్న నిబద్ధత ఎంతో గౌరవాన్ని సంపాదించిపెట్టిందని తెలిపారు.జస్టిస్ లిసా గిల్ తన పదవీకాలంలో విజయవంతం కావాలని, స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. వివేకం, చిత్తశుద్ధితో న్యాయాన్ని అందిస్తూ, చట్టబద్ధమైన పాలనను నిలబెడతారని తాను విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

## మోడల్ ప్రహరి స్కూల్ ఈబీసీ ఎస్. అగ్రహారం ఫేర్వెల్ డే వేడుకలు

**రౌతులపూడి**

రౌతులపూడి మండలంఏస్. అగ్రహారం గ్రామం మోడల్ ప్రహరి స్కూల్ ఈబీసీ పాఠశాల చివరి రోజున ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పిల్లలు వారి అద్భుత ప్రతిభతో అందరినీ అలరించారు. పేరెంట్స్, ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి నృత్యాలు చేసి వాతావరణాన్ని ఉత్సవ స్వరూపం చేశారు.వేడుకలో ప్రధానోపాధ్యాయకులు వెంకటరమణ, సోమశేఖర్, వీర్రాజు ప్రసాదు, తేజస్విని ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు రాజబాబు, చినబాబు, వరహాలు శ్రీనివాస్ మాస్టర్ పాల్గొన్నారు. పాఠశాల చివరి రోజు సందర్భంగా పేరెంట్స్, ఉపాధ్యాయులు పిల్లలతో చక్కగా ముచట్ చేసుకుని గడిపారు. ఈ వేడుకలు అందరి మనసులో మరోసారి గుర్తుండిపోయేలా జరిగాయి.



RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

# రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన వి.ఓ.ఏ లకు ఉచిత 5జి స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ




కోడుమూరు ప్రతినిధి
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఋూా లకు ఉచిత 5+ స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా కొనసాగుతున్న సందర్భంగా, జిల్లా పరిషత్ కమిటి హాల్ లో కోడుమూరు శాసనసభ్యులు శ్రీ బొగ్గుల దస్తగిరి గారు కర్నూలు మండల పరిధిలో సేవలు అందిస్తున్న ఋూా లకు ఉచితంగా 5+ స్మార్ట్ ఫోన్‌లను పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఋూా ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలను వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని చెప్పారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఈ 5+ స్మార్ట్ ఫోన్‌లను అందిస్తున్నట్లు తెలిపారు.స్మార్ట్ ఫోన్‌ల ద్వారా ఋూా లు రియల్ టైమ్‌లో సమాచారాన్ని నమోదు చేయడం, ప్రభుత్వ పథకాల వివరాలను త్వరగా అందించడం, ప్రజల సమస్యలను వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయడం వంటి పనులు మరింత సులభంగా చేయగలరని ఎమ్మెల్యే గారు అన్నారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడానికి ప్రతి ఒక్క ఋూా లు సేవలు అందిస్తారని తెలియజేసారు.రాష్ట్ర వ్యాప్తంగా ఋూా లకు ఉచిత స్మార్ట్ ఫోన్ లను అందించడం పట్ల ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారికి ఋూా లు కృతజ్ఞతలు తెలపడమైనది. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి వర్యులు కృషి చేస్తున్నారని కావున మహిళలు ప్రభుత్వం చేకూర్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్క ఋూా లు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేసి మహిళల సంక్షేమం కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఫీుూ శ్రీ రఘునాథ్ గారు, ఏపీఎం రఘునాథ్ గౌడ్, డిప్యూటీ వీణా భరత్ గారు,సూర్య మండలి మహిళా సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి అరుణమ్మ గారు,అధికారులు,స్థానిక కూటమి నాయకులు, అధికారులు, ఋూా లు పాల్గొన్నారు.




# కర్నూలు సునయన ఆడిటోరియంలో ఘనంగా భగీరథ మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నా పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాం బాబు....

కర్నూల్
కర్నూల్:కర్నూలు నగరంలోని సునయన ఆడిటోరియంలో శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి గారి రాష్ట్ర స్థాయి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గారు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కిష్టమ్మ గారు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శాంబాబు గారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల, బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి పని చేసే పార్టీ అని తెలిపారు. ముఖ్యంగా ఇటువంటి సంప్రదాయ వృత్తులు చేపట్టే కులాలకు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రత్యేక గుర్తింపు, ప్రాధాన్యం కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు.భగీరథ మహర్షి గారి తపస్సు, కృషి ద్వారా గంగానదిని భూమికి తీసుకువచ్చిన గొప్ప చరిత్రను గుర్తుచేస్తూ, సమాజానికి సేవ చేయాలి అనే భావనతో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గారు అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మహర్షి గారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప్పర సాగర రాష్ట్ర చైర్మన్ ఆర్. వెంకటరమణప్ప గారు, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్ గారు, బొందిలి చైర్మన్ విక్రమ్ సింహ గారు, ఉప్పర సాగర డైరెక్టర్ ఎల్.వి ప్రసాద్ గారు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి గారు, కర్నూలు జిల్లా ఉప్పర సాగర అధ్యక్షుడు గోపాల్ గారు మరియు సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు సెన్సెస్ బిఎల్ఓ డ్యూటీలు వద్దు

## వేసవి సెలవులు ప్రకటించాలి.సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర డిమాండ్...

పత్తికొండ
పత్తికొండ:రాష్ట్రంలోని పేద గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలకు అంగన్ వాడీలు అనేక సేవలు అందిస్తున్నారని, ఇప్పటికే పని భారమై తీవ్ర ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్త జనాభా లెక్కలు సెన్సెస్, బూత్ లెవెల్ ఆఫీసర్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర తెలిపారు. గురువారం పత్తికొండ పట్టణంలోని సిడిపిఓ కార్యాలయం ముందు అంగన్వాడి వర్కర్స్ అండ్ పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది సుధా కి . ఈ కార్యక్రమానికి అంగనవాడి సిఐటియు వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు చిట్టెమ్మ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సిఐటియు కార్యదర్శి ఎం. రవిచంద్ర, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
రాష్ట్రంలో మాతృ మరణాలు శిశు మరణాలు తగ్గించడానికి కృషి చేస్తూ ప్రీస్కూల్ నడపడంతోపాటు గర్భిని బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇస్తున్నారని ఆరోగ్య సలహాలు గృహ సందర్శనలు నిత్యం పని భారం పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించడం వల్ల ప్రీస్కూల్ దెబ్బతింటుందని గతంలోని అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించామని ఎలాంటి ఫలితం లేని నైపథ్యంలో సమ్మె కూడా చేశామని, దీనికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అదన పనులు అప్పగించరాదని ప్రభుత్వం కూడా జీవో జారీ చేసినప్పటికీ దానికి విరుద్ధంగా జనాభా లెక్కల సెన్సెస్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులు ఒత్తిడి చేయడం మరింతగా ఒత్తిడి చేస్తే తీవ్ర మనోవేదన గురవుతారని, అన్ని రంగాలకు వేసవి సెలవులు ఉన్నా అంగన్వాడీలకు మాత్రమే వేసవి సెలవులు లేవని అయితే ఈ సంవత్సరం వేసవి సెలవులు ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు అదనపు పని భారం మోపుతున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే ఆలోచించి అదనపు పని భారం తగ్గిస్తూ వేసవి సెలవులు ప్రకటించి అంగన్వాడీల ఆరోగ్య పరిరక్షణకు తగు




చర్యలు తీసుకోవాలని, అదనపు యాప్ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని యాప్ల పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.
తక్కువ వేతనాలతో సంక్షేమ కార్యక్రమాలని ప్రజలకు సక్రమంగా అందించే అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు దూదేకొండ లక్ష్మి, సావిత్రిబాయి, రమాదేవి జయలక్ష్మి నరసమ్మ హైమావతి పద్మావతి కళావతి తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్డును ప్రాంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



పాతపట్నం
హిరమండలం మండలం అక్కరాపల్లి నుండి పూని పేట వయా కిట్టాలపాడు గ్రామం వరకు రూ.200 లక్షల ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం పరిధిలో అక్కరాపల్లి బీటీ రోడ్డు నుండి పూనిపేట వయా కిట్టాలపాడు పాడుగ్రామం వరకు రూ.200.00 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు.ఈ రోడ్డు నిర్మాణం ద్వారా అక్కరాపల్లి, కిట్టాలపాడు, పూనిపేట గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, రైతులకు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడం మరింత సౌకర్యవంతంగా మారుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి వంటి పథకాల ద్వారా విస్తృతంగా నిధులు కేటాయిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ లో రూ. 2.49కోట్లతో వసతులు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.

**- ఎల్.ఎన్.పేట లో రూ. 2.49 కోట్లతో నిర్మించిన అదనపు వసతులు,గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్**

**-విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే ఎంజీఆర్**

**-సమగ్ర శిక్ష నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు.**

పాతపట్నం
పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీ బీవీ జూనియర్ కాలేజీలో సమగ్ర శిక్ష 2024-25 నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులు, కంప్యూటర్ మరియు ఆర్ట్ & క్రాఫ్ట్ రూములను పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర శిక్ష నిధుల అంచనా వ్యయంతో అదనపు వసతులు గదులు కేజీబీవీ జూనియర్ కాలేజీ విద్యార్థినుల సౌకర్యార్థం రూ. 212.02 లక్షల 2.12 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించిన అదనపు వసతి గదులను ప్రారంభించడం సంతోషంగా ఉంది.కంప్యూటర్ & ఆర్ట్ రూములు విద్యార్థినులకు సాంకేతిక విద్యను,సృజనాత్మకతను అందించే లక్ష్యంతో రూ. 18.50 లక్షల వ్యయంతో మరియు




కంప్యూటర్ రూమ్, మరియు మరో రూ. 18.50 లక్షల వ్యయంతో ఆర్ట్ & క్రాఫ్ట్ రూమ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చాం.మొత్తంగా సుమారు రూ. 2.49 కోట్ల నిధులతో ఈ భవన నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేశామని ఆయన తెలిపారు"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఐటి మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల



మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. సమగ్ర శిక్ష నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థినులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి." అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు ,విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ రామ్మోహన్ ఆదోని బిజెపి నాయకుడు నాగరాజ్....

గుత్తి
గుత్తి:తమిళనాడు ఎన్నికల ప్రచార కార్యక్రమాలను ముగించుకొని తిరుగు ప్రయాణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులను గుత్తి లో మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు డాక్టర్ రామ్మోహన్ ఆదోని బిజెపి నాయకుడు నాగరాజ్
(ఢిల్లీ) నేషనల్ కౌన్సిలింగ్ మెంబర్ గీతామూర్తి తో పాటు తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జై శ్రీ తమిళనాడులో పార్టీ తరపున ఎన్నికల ప్రచార బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చేరుకున్న వారిని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ రామ్మోహన్. మరియు ఆదోని బిజెపి నాయకులు బి.నాగరాజ్ కలిశారు.
ఈ సందర్భంగా వారు నాయకులకు పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం మరియు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొదటి ఆరేళ్లలో చిన్నారుల మెదడు అభివృద్ధి

మంత్రాలయ ఏప్రిల్ 23: మంత్రాలయం మండలం చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తల్లిదండ్రులకు కుటుంబాలకు ఐసిడిఎస్ కార్యాలయంలో 'పోషణ పక్వడ' కార్యక్రమం నిర్వహించారు. "మొదటి ఆరేళ్లలో చిన్నారుల మెదడు అభివృద్ధిని పెంపొందించడం" అనే ప్రధాన ఇతివృత్తం ఏప్రిల్ 9 ప్రారంభమై నేటితో ముగిశాయని ప్రాజెక్టు ఆఫీసర్ రాజేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్వైజర్ సుమిత్ర కార్యకర్తలు భీమేశ్వరి, కళ్యాణి మాట్లాడుతూ.. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి మొదటి 1000 రోజులు అత్యంత కీలకమని తెలిపారు.



హైదరాబాద్ ఎస్టేట్
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

# పీఎం రాహత్ ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స

## ఆర్థిక భారం లేకుండా ప్రాణరక్షణ చికిత్సకు ప్రభుత్వం భరోసా -వాహనాల ఫిట్నెస్ లో రాజీపడం : మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ఒంగోలు, : రోడ్డు ప్రమాదాల తర్వాత గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సహాయం అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ ( ప్రధాన మంత్రి రోడ్డు ప్రమాద బాధితుల ఆసుపత్రి & హామీతో కూడిన చికిత్స) పథకం ఎంతో కీలకమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. గురువారం ఒంగోలు వచ్చిన ఆయన ఈ పథకానికి సంబంధించిన కరపత్రాలను ఒంగోలు ఎమ్మెల్యే .దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ లతో కలిసి స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రమాద బాధితులకు 7 రోజుల పాటు ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుందని పేర్కొన్నారు. 112 అత్యవసర సేవలతో అనుసంధానం ద్వారా బాధితులను వేగంగా ఆసుపత్రులకు తరలించడం, పోలీసు, ఆసుపత్రుల సమన్వయం మెరుగుపడడం జరుగుతుందని తెలిపారు. ఆధునిక డిజిటల్ వ్యవస్థల ద్వారా చికిత్స, క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరికీ చికిత్సలో అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించే, లేదా అంబులెన్స్‌కు సంబంధిత సమాచారం ఇచ్చే వారి పట్ల ( గుడ్ సమరిటేరియన్) కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా



ఆలోచించిందని, వీరికి ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని చెప్పారు. ఈ విధమైన సహాయం చేసే వారికి రూ.25 వేల ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.

ఉల్లంఘనలపై ఉక్కుపాదమే

రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా, పోలీసు, అగ్నిమాపక శాఖలు సమన్వయంతో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు. స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురైనప్పుడు అగ్ని చెలరేగి ప్రాణ నష్టం ఎక్కువగా ఉంటోందన్నారు. ఇలాంటి వాటిపై ఉన్నత స్థాయిలో నివేదికలు తెప్పించుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత 20 రోజుల్లో సుమారు 12 వేల తనిఖీలు చేపట్టి 46 బస్సులను సీజ్ చేశామన్నారు. ఈ ప్రభుత్వానికి ఆదాయ రాబడి కంటే ప్రయాణికుడి ప్రాణమే అత్యంత ముఖ్యమన్నారు. 400 - 500 కిలోమీటర్ల దూరం ప్రయాణించే కాంట్రాక్టు క్యారియర్ బస్సులలో తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. 2022 తర్వాత వచ్చిన బస్సులు కొత్త సాంకేతికత ఆధారంగా



నడుస్తున్నాయని, వీటిల్లో ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉంటున్నాయి అన్నారు. 2022 అంటే ముందు వచ్చిన బస్సులకు కూడా ఈ విధంగా భద్రతాపరమైన ఏర్పాట్లు చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించామన్నారు. మన రాష్ట్రం నుంచి ప్రైవేటు బస్సులను ఆపరేట్ చేసే యజమానులు తప్పనిసరిగా మన రాష్ట్రంలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఇక్కడ కూడా టాక్స్ తగ్గిస్తామన్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదన ఇప్పటికే ముఖ్యమంత్రికి సమర్పించామన్నారు. ప్రైవేటు ఆపరేటర్లు కూడా రిజిస్ట్రేషన్ లను స్థానికంగా ఉండేలా మూడు నెలల్లోగా మార్చుకుంటామని చెప్పినట్లు మంత్రి తెలిపారు. వాహనాల ఫిట్నెస్ విషయంలో మాత్రం రవాణా శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్ల వలన ప్రమాదాలు జరగకుండా వాహనాల యజమానులు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. లారీలలో ఓవర్ లోడును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మంత్రి స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ ప్రమాద బాధితులకు సహాయం చేయడంతో పాటు ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది అన్నారు. రోడ్లకు అవసరమైన మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. వాహనదారులు కూడా చట్టాలు, నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని డ్రైవింగ్ సమయంలో మితిమీరిన వేగం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రమాద బాధితులకు సహాయం చేయడంలో ప్రజలు వెనకంజ వేయరాదని ఆయన సూచించారు.

ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు రవాణా చట్టాలు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఒక్కరూ విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. పీఎం రాహత్ చాలా మంచి పథకం అని, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన పేదలకు మెరుగైన వైద్యం అందటంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శివరాం ప్రసాద్, డిటిసి సుశీల, ఎన్టీఆర్ వైద్య భరోసా జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, రోడ్లు భవనాల శాఖ ఈ.ఈ. గోపీ నాయక్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను డిటిసి సుశీల ఈ సందర్భంగా వివరించారు.

# భూములు ఇచ్చిన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూస్తాం

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి

ఉలవపాడు,

సోలార్ ప్రాజెక్ట్ కి భూములు ఇచ్చిన ప్రతి ఒక్కగిరిజన కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు తప్పకుండా అందేలా చూస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా. బొజ్జి రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం ఉలవపాడు మండలం మర్రిచెట్టు సంఘం, ఆకుతోట సంఘం గ్రామాలలో ఆయన పర్యటించి గిరిజనుల నుండి సమస్యలు విని ,అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మర్రిచెట్టు సంఘం గిరిజన ప్రజలు గత 40 సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నారని ,వారికి ఇప్పటికీ ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని , వర్షాలు పడితే ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం స్మశాన వాటిక కూడా లేదని ఎవరన్న చనిపోతే అప్పుడు వారు పడే బాధ వర్ణాతీతం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు కూడా



ఇచ్చామని, పరిహారం, నివాసం తోపాటు ఉపాధి కూడా కల్పించాలని వారు కోరారని అధికారులు ఈ విషయం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యత ప్రకారం అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులని ఆదేశించారు. ఆకుతోట సంఘం గ్రామాలలో కూడా గిరిజన సమస్యలు విన్నారు. వారు కూడా స్మశాన వాటిక, సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చారు, ఆధార్ కార్డులు లేకపోవటం వంటి సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత ప్రకారం అన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఈ రోజు వచ్చిన అర్జీలు, విన్న సమస్యలు పరిష్కారం




అయ్యేవి వెంటనే పరిష్కరించేలా చూస్తామని ,కానీ పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ , ఎస్టి కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వర రావు, కాకి లక్ష్మి, పి.వెంకటప్ప , డిప్యూటీ డైరెక్టర్ కట్టా సాంబయ్య,

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి తదితర అధికారులు, గిరిజన జాతుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన పై శిక్షణ తరగతులు పూర్తి

ఉలవపాడు, అమరావతి జ్యోతి, ఆగష్టు :-23

మండల కేంద్రంలోని స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ నందు జనగణన 2027 ఫేస్ వన్ లో భాగంగా మూడవ బ్యాచ్ కి మూడవ రోజు ఫీల్డ్ ట్రైనర్ లు నియమించబడిన ఎన్యూమరేటర్ లకు మరియు సూపర్వైజర్ లకు. శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో ఛార్జ్ ఆఫీసర్ అయిన తహాశీల్దార్ ఏవి రవి శంకర్ ,అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్ అయిన ఎంపిడిఓ సురేష్, ఎంఈఓ రమణయ్య, ఈఓపీఆర్డి శ్రీనివాసులు ఏఎస్ఓ పుష్పలత పాల్గొని జనగణన ప్రతిజ్ఞ చేయడం జరిగింది. నియమించబడిన ఎన్యూమరేటర్ లు మరియు సూపర్వైజర్ లు ప్రతీ ఒక్కరూ జనగణన మొదటి విడత భాగంలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణనలో ఖచ్చితమైన గణాంకాలు సేకరించి ప్రగతి ప్రణాళికలు లో భాగస్వాములు కావడం గర్వంగా భావించాలని మరియు ప్రజలు ప్రతీ ఒక్కరు జనగణన కు సహరించాలని మరియు అందరూ స్వీయ గణన లో పాల్గొనాలని తహాశీల్దారు ఏ వి రవి శంకర్ తెలియపరిచారు. ఫీల్డ్ ట్రైనర్ లను టెక్నికల్ టీమ్ అయిన విలేజ్ సర్వేయర్ లు కార్తీక్ మరియు రాజేష్ ఛార్జ్ ఆఫీసర్ ను అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్ ను ఏంఈఓ ను ఈఓఆర్ డి ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్ లు సూపర్వైజర్ లు ఏఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు.

# వెలిగండ్ల కస్తూరిబా పాఠశాలలో 8వ, పోషణ్ అభియాన్- పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమం..

## పాల్గొన్న మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పిడి- పద్మావతి

వెలిగండ్ల, అ

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9వ తేదీ, నుండి 23వ తేదీ వరకు, అనగా 15 రోజులపాటు నిర్వహించినటువంటి పోషణ్ అభియాన్,పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని వెలిగండ్ల లోని కస్తూరిబా పాఠశాల నందు గురువారం వెలిగండ్ల ప్రాజెక్టు అధికారిని ఎస్కే ఆషా బేగం అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మార్కాపురం జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడి పద్మావతి మాట్లాడుతూ, గర్భవతులు, బాలింతలు, చిన్న బిడ్డలు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లను గురించి వివరించారు. అలాగే చిన్న బిడ్డలకు ప్లాస్టిక్ కవర్స్ లో ఉండే ఆహారం పెట్టకుండా తాజాగా ఉండే ఫుడ్ ను పిల్లలు అందించాలని తల్లులకు సూచించారు. కుటుంబంలో ఎక్కువ సమయాన్ని గడిపేందుకు వారిని ఆట,పాటలతో మరియు ముఖ్యంగా మాట్లాడించటం, బొమ్మలతో ఆడుకోవడం వంటివి చేయించడం, వస్తువులను తాకించటం, కొత్త పరిసరాలను చూపించడం




ద్వారా మెదడు చురుకుగా మారుతుందని తెలిపారు. అలాగే పిల్లలు పట్ల తగినంత ప్రేరణ ప్రేమ మరియు పోషణకు సంబంధించినటువంటి మంచి ఆహారాన్ని అందించడం ద్వారా పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మంచి ఆరోగ్యంతో పాటు వారి భవిష్యత్తుకు పునాది వేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ సుశీల, పాఠశాల సిబ్బంది మరియు అంగన్వాడీ సూపర్వైజర్ దేవా కృపావరం, ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం శామ్యూల్, స్థానిక అంగన్వాడీ టీచర్లు, పిల్లల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ విద్యార్థి మేలుకో మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకో.

కడియం

మాదక ద్రవ్యాలను అరి కడదాం, భవిష్యత్తును బంగారు మయం చేసుకుందాం, అంటూ నినాదాలు చేస్తూ కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం కడియం పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలు, గంజాయి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా కడియం దేవి సెంటర్ లో విద్యార్థులతో కలిసి నిర్వహించిన భారీ



మానవహారం స్థానికుల్లో చైతన్యాన్ని నింపింది. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నినాదాలతో సెంటర్ మారుమోగింది. ఈ సందర్భంగా సిఐ అల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు మత్తు మహమ్మారి కేవలం నగరాలకే పరిమితం కాలేదని, పెద్ద పెద్ద యూనివర్సిటీల నుండి పల్లెటూరి పాఠశాలల వరకు విస్తరించిందన్నారు. యువతను తప్పుదోవ పట్టించి, దేశ భవిష్యత్తును అంధకారం చేస్తోన్న గంజాయి, మాదక ద్రవ్యాలను వేళ్లతో సహా పెకిలించడానికి పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండటంతో పాటు, తమ పరిసరాల్లో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఊపిరితిత్తులు, మెదడు పనితీరు మందగించి అకాల మరణం సంభవిస్తుందని, డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, విదేశీ ప్రయాణాలకు అనర్హులవుతారని, వ్యసనపరుల వల్ల కుటుంబాలు వీధిన పడతాయని, నేరాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామమాజీ ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ, బూసి సువర్ణవేణి, ఎస్సై నాగ దుర్గాప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా గర్జించిన యాత్ర





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 23:-
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహిళల గౌరవం, భద్రత మరియు రాజకీయ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన "మహిళా ఆగ్రహ యాత్ర" జిహెచ్ఎంసి కార్యాలయం నుంచి ఇందిరా పార్క్ వరకు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ యాత్రలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, ఆవేదనలు మరియు హక్కుల కోసం బలమైన గళాన్ని వినిపించారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, రాజకీయ ప్రాతినిధ్యం లోపంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్‌నగర్ బీజేపీ మహిళా నాయకులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల సాధికారత కోసం తమ అంకితభావాన్ని వ్యక్తం చేశారు. మహిళల గౌరవాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజకీయాల్లో మహిళలకు మరింత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఏకమైతే సమాజంలో గొప్ప మార్పు తీసుకురాగలరని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్, ఎంపీ ఈటల రాజేందర్ ఈ యాత్రలో పాల్గొని మహిళల హక్కుల పరిరక్షణకు తమ పూర్తి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ విషయంలో చూపిస్తున్న ద్వంద్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, మహిళలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళా శక్తి ఏకమైతే మార్పు తప్పనిసరిగా సాధ్యమని, ఈ ఉద్యమం మరింత బలంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మహిళల హక్కుల కోసం ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఈ యాత్ర మరోసారి స్పష్టంగా తెలియజేసింది.

# వరంగల్‌లో ఆర్టీసీ విలీనంపై నిరసనగా డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 23:-



వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ కార్మికుల ఆవేదన తీవ్ర రూపం దాల్చింది. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే విషయంలో జరుగుతున్న కాలయాపనకు నిరసనగా, నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.సమాచారం ప్రకారం, ఆర్టీసీ విలీనంపై ప్రభుత్వం తీసుకుంటున్న ఆలస్యం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న శంకర్ గౌడ్, తన నిరసనను తీవ్ర స్థాయిలో వ్యక్తం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు, సంఘటన చోటుచేసుకున్న వెంటనే అక్కడున్న సహచరులు, స్థానికులు అప్రమత్తమై అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్‌కు తరలించినట్లు సమాచారం.ఈ సంఘటనతో ఆర్టీసీ కార్మికుల్లో ఆందోళన మరింత పెరిగింది. సంవత్సరాలుగా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం, ఉద్యోగ భద్రతపై వంటి కారణాలతో కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆర్టీసీ విలీనంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ ఘటనను నేపథ్యంలో తీసుకుని, ఆర్టీసీ కార్మికులు భావోద్వేగాలకు లోనుకాకుండా శాంతియుత మార్గాల్లో తమ సమస్యలను వెల్లడించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుంది

## ఆర్టీసీ కార్మికులకు త్వరలో శుభవార్త

## ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి




హైదరాబాద్, ఏప్రిల్ 23: దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని, ఆర్టీసీ కార్మికులు త్వరలోనే శుభవార్త వింటారని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో టి.జి.ఎస్.ఆర్.టి.సి ఐ.ఎన్.టి.యు.సి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి.చంద్ర శేఖర్, వై.నాగన్న గౌడ్, ఆర్టీసీ స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడిశాల అబ్రహంలతో కలిసి మొగుళ్ల రాజిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టడం బాధకరమన్నారు. ఐ.ఎన్.టి.యు.సి తరపున సమ్మెకు మద్దతు తెలపడంతో పాటు నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటున్నామని తెలిపారు. ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ సంస్థలు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డితో పాటు ఆర్టీసీ ఎండి వై.నాగి రెడ్డిని కలిసి కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశామని తెలిపారు. అయితే ఆర్టీసీ జెఎసి ప్రతిపాదించిన 32 డిమాండ్లలో 29 డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంతో పాటు కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాలపై విశ్లేషించేందుకు సమయం కోరుతుందని చెప్పారు. గత బి.ఆర్.ఎస్ హాయంలో ఆర్.టి. సి కార్మికులు 55 రోజులు సమ్మె చేస్తే వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, ఇప్పుడు హరీష్ రావు పాటు బి.ఆర్.ఎస్ నేతలు కార్మికులపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో ఆర్.టి.సి విలీన ప్రక్రియ ఆలస్యం అయిన ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు అందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడగానే పెండింగ్ ఉన్న 2017 పి.ఆర్.సి క్లియర్ చేశామని, పెండింగ్ డిఎలు లేకుండా క్లియర్ చేశామన్నారు. 2013 పెండింగ్ బాండ్స్ క్లియర్ చేయడంతో పాటు రూ.1205 కోట్లు ఉన్న పిఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని తెలిపారు. అలాగే రూ.690 కోట్లు ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామన్నారు. ఇవే కాకుండా నెల వారిగా పిఎఫ్, సిసిఎస్ కి రూ.75 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులపై పని భారం పడకుండా ఉండడానికి 4538 ఉద్యోగాల నియామకాలు భర్తీ త్వరలోనే పూర్తవుతుందని, సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న 1134 కారుణ్య నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వివిధ కారణాలతో శాశ్వతంగా సర్వీసు నుండి రిమూవ్ అయిన వారిలో ఇప్పటి వరకు దాదాపు 250 మందికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్.టి.సి విలీన ప్రక్రియలో ఆలస్యం జరిగినా, అప్పాయింట్ డేట్ ప్రకటించాలని, యూనియన్లకు పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్.డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం సక్సెస్ కావడంలో ఆర్.టి.సి కార్మికుల పాత్ర చాలా కీలకమైందన్నారు. గౌడిశాల అబ్రహం, వై.నాగన్న గౌడ్ మాట్లాడుతూ ఆర్.టి.సిలో ఉద్యోగులపై పనిభారం తగ్గించడంతో పాటు తార్నాక ఆర్.టి.సి ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్.డబ్లు.యు నాయకులు ఎర్రొళ్ల జయ, అఫీజ్ ఖాన్, సురేందర్, వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

## -27న 'గో గౌరవ ఆహ్వాన్ అభియాన్'



హైదరాబాద్, ఏప్రిల్ 22: గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోవుల సంరక్షణ చేపట్టాలని, దేశంలో గోవధను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న 'గో గౌరవ ఆహ్వాన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్, గోవత్స ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీ మనోహర్ పల్లోడ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్, గోవత్స ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీ మనోహర్ పల్లోడ్ మాట్లాడుతూ.. 'గౌ' సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్' కింద, గోమాతకు రాష్ట్రమాత, రాష్ట్ర ఆరాధ్య రాజ్యాంగ హోదా కల్పించాలని కోరారు. కేంద్రంలో గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఒక ఏకీకృత కేంద్ర చట్టాన్ని రూపొందించాలని కోరుతూ 27న సోమవారం నాడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల గవర్నర్లకు, ముఖ్యమంత్రులకు వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రచారం ఏ రాజకీయ పార్టీకి, సంస్థకు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ఇది గోమాత సేవ, రక్షణ, గౌరవానికి అంకితమైనదని వారు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత ప్రభుత్వాలు 65 ఏళ్లలో కూడా సాధించలేని చారిత్రాత్మక కార్యాలు సాధించబడ్డాయని జస్మత్ పటేల్ అన్నారు. ఇది మోదీ యొక్క అచంచలమైన దేశభక్తి, ఉక్కు సంకల్పం, అద్భుతమైన సామర్థ్యం వల్లే సాధ్యమైందని తెలిపారు. అయోధ్యలో శ్రీరాముని ఆలయం, కాశీ విశ్వనాథ ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, జమ్మూ కాశ్మీర్ ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం పట్ల ప్రధానికి ఉన్న సంకల్పానికి సనాతనులందరూ తలవంచుతారని అన్నారు. భారతీయ ఆవు మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి సజీవ చిహ్నం. ఆవుకు రక్షణ లేనంత కాలం, మన సాంస్కృతిక సమగ్రత అసంపూర్ణంగానే మిగిలిపోతుందని పేర్కొన్నారు. భారతదేశ ఆధ్యాత్మిక తేజస్సును పునరుజ్జీవింపజేసినట్లే, కేంద్ర చట్టం ద్వారా ఆవుకు రక్షణ, జాతీయ గౌరవం కల్పించడం ద్వారా భారతదేశ సాంస్కృతిక పునరుజ్జీవనం అనే ఈ గొప్ప త్యాగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి చేయగలరనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. సరిహద్దుల గుండా జరిగే అక్రమ రవాణా, క్రూరమైన వధ, వీధుల్లోని ఆవుల దుస్థితి చూసి ప్రతి సనాతన భారతీయుడి హృదయం విలపిస్తోందన్నారు. ప్రధాని పనితీరు ఎల్లప్పుడూ నిశ్చయాత్మకంగా, ఫలితాత్మకంగా ఉంటుంది, అందుకే యావత్ దేశం ప్రధాని వైపు ఆశతో చూస్తోందన్నారు. ప్రధాని నాయకత్వంలో ప్రతి భారతీయుడు ప్రతిజ్ఞ చేసిన రాజ్యాంగ గౌరవం, ఆచంచలమైన రక్షణ, సరైన సేవ ఆవుకు లభిస్తాయని దేశానికి పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. పశువులు కేవలం విశ్వాసానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, అవి భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని సిఏ మురళీ మనోహర్ పల్లోడ్ అన్నారు. ప్రధానమంత్రి ఆత్మనిర్భర భారత్ కల ఎప్పుడైతే పూర్తిగా సాకారమవుతుందో అప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఆహార ప్రదాతలైన రైతులు, రసాయన ఎరువుల విషచక్రం నుండి విముక్తి పొంది. గోవుల ఆధారిత సహజ వ్యవసాయాన్ని స్వీకరిస్తారని అన్నారు. ఇది నేల సారవంతాన్ని పునరుద్దరించడమే కాకుండా, ప్రతి భారతీయునికి సాత్విక ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యకరమైన, వ్యాధి రహిత భారతదేశానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. బలమైన నాయకత్వంలో.పశువుల సంరక్షణ, దేశ ఆహార భద్రతకు, గ్రామీణ శ్రేయస్సుకు కొత్త దిశను అందిస్తుందన్నారు. రిదేష్ జాగీర్దార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 'గౌ' సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్' కింద ఏప్రిల్ 27న 5 వేల మండల కార్యాలయాల్లో వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ 'గౌ సమ్మాన్' ఆహ్వాన్ అభియాన్' కింద, దేశంలోని సుమారు 780 జిల్లాల్లోని ప్రతి జిల్లా కేంద్రంలో ముగ్గురు సాధువులు, ముగ్గురు గోవుల ప్రేమికులు పాల్గొని, ఆయా జిల్లాలోని ఇతర గోవుల ప్రేమికులు.. సాధువులు, గోరక్షకులతో అనుసంధానం చేస్తారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ఏ సంస్థ, సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడదని పేర్కొన్నారు. ప్రధాన పోషకురాలు వేద లక్షణ గౌ మాత అధ్యక్షుడు నంది బాబా (వృషభ)కు ఇది అంకితం చేయబడుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో ఏ సాధువు, మహంత్, నాయకుడు, నటుడు, కార్యకర్త యొక్క ఫోటో, పోస్టర్, బ్యానర్, హోర్డింగు ఏర్పాటు చేయరని తెలిపారు. కార్యక్రమంలో తరుణ్ మెహతా, బద్రివిశాల్ లోయా, బాల స్వామి బండారి, కె. రమేష్, తదితరులు పాల్గొనారు.

# గనుల సంక్షేమ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం





హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గురువారం ఏరియా పర్సనల్ విభాగం మరియు గనుల సంక్షేమ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఏరియా డీ.జీ.ఎం (పర్సనల్) సి.హెచ్.అశోక్ మరియు ఏరియాలోని అన్ని గనుల సంక్షేమ అధికారులు వెల్ఫేర్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. సమస్యల సత్వర పరిష్కారం ఉద్యోగుల వ్యక్తిగత మరియు పని సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పర్సనల్ విభాగం ఫైళ్లను వేగవంతం చేయాలని జీ.ఎం ఆదేశించారు. మెడికల్ బెనిఫిట్స్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అందే వైద్య సదుపాయాలు, ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు, టెర్మినల్ బెనిఫిట్స్ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు ఈ సందర్భంగా డీ.జీ.ఎం (పర్సనల్) అశోక్ మాట్లాడుతూ జీఎం ఆదేశాల మేరకు పర్సనల్ విభాగం ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీజీమ్ కిరణ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, మందమర్రి ఏరియాలోని వివిధ గనుల సంక్షేమ అధికారులు మరియు పర్సనల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలకు ఉత్సాహం, రంగారెడ్డి జిల్లాలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 23:-
రంగారెడ్డి జిల్లా: జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల బాలబాలికలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ శిబిరాలు మే 1, 2026 నుంచి మే 31, 2026 వరకు నెల రోజుల పాటు కొనసాగనున్నాయి. 14 సంవత్సరాల లోపు బాలబాలికల కోసం వివిధ గ్రామీణ క్రీడల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. రాష్ట్ర క్రీడా సంస్థ పర్యవేక్షణలో జరుగనున్న ఈ శిబిరాల ద్వారా గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందే అవకాశముందని అధికారులు తెలిపారు.
ఈ శిబిరాలను నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, శారీరక విద్యా దర్శకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల అధికారి స్వర్ణలత ఈ ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు తాము నిర్వహించదలచిన క్రీడా విభాగం, క్రీడా ప్రాంగణం వివరాలు, మొబైల్ సంఖ్యను తెలియజేస్తూ తమ దరఖాస్తులను ఏప్రిల్ 25, 2026లోపు సమర్పించాలి. దరఖాస్తులను జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, ఇండోర్ స్టేడియం, సరూర్ నగర్, ఎల్.బి. నగర్ చిరునామాకు పంపించవచ్చు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల అభ్యర్థులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు



# ఆర్టీసీ సమ్మెకు సిపిఐ మద్దతు, పేదల రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 23:-
రాష్ట్రంలో పేద సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ప్రధాన రవాణా మార్గం ఆర్టీసీ బస్సులేనని, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అవి సక్రమంగా నడవకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు సిపిఐ మండల సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బండ్లగూడ బస్ డిపో వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో అజ్మీరా హరిసింగ్ నాయక్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. కోట్లాది పేద ప్రజలకు ఆధారమైన ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలనే యత్నం కార్మికులతో పాటు సామాన్య ప్రజలకు కూడా అన్యాయం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల కుటుంబాలకు ఉచిత వైద్యం మరియు పిల్లలకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులు ఉంచిన 31 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. డిపో ఎదుట శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. గత ప్రభుత్వ విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తే ప్రజల్లో అసంతృప్తి పెరిగి తిరుగుబాటు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.




ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతరాజు నరసింహ, బిఓసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, సిపిఐ నాయకులు పేరాల గోపి, శోభన్, అశోక్, ఉప్పలయ్య, మల్సూర్ మరియు బండ్లగూడ డిపో ఆర్టీసీ కార్మిక జేఏసీ నాయకులు పాపయ్య గౌడ్, ఎస్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, ఆచాలు, నాగార్జున రెడ్డి, జగన్, కే రెడ్డి, నర్సింహా, జేఎం రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్

## ఈ నెల 25 నుంచి నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం, క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం

## కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 23:-
ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు.
ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం.
ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.
నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్దారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు.
మధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు.
"తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.




# ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 23:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల సమస్యలపై గళమెత్తారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ముందు తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన ధర్నాకు మద్దతు తెలిపేందుకు వెళ్లే క్రమంలో, పోలీస్ అధికారులు తనను అడ్డుకుని హౌస్ నిర్బంధం చేసినట్లు ఆయన తెలిపారు.
టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఏసీపీ రాజు, సంబంధిత సిఐలు అన్యాయంగా తనను నిర్బంధించారని ఆరోపించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, కార్మికుల పక్షాన నిలబడే నాయకులను అణచివేయడం సరైంది కాదని ఆయన తీవ్రంగా స్పందించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, వారి న్యాయమైన డిమాండ్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్మికుల జీవనోపాధి, ఉద్యోగ భద్రత, వేతనాలు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల వారు రోడ్డెక్కాల్సి వచ్చిందని పేర్కొన్నారు. "ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర రవాణా వ్యవస్థకు వెన్నెముకలాంటివారు. వారి కష్టాలు పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, బీఆర్ఎస్ పార్టీ తరపున మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం, అని మంచిరెడ్డి కిషన్ రెడ్డి హెచ్చరించారు. కార్మికుల పట్ల సంఘీభావం తెలుపుతూ, వారికి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్నాటి రమేష్, జర్కోని రాజు, కౌన్సిలర్స్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యకు నూతన బలం

## లిప్రభుత్వ పాలిటెక్నిక్‌కు కంప్యూటర్ల అందజేసిన మల్ రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 23:-
ఇబ్రహీంపట్నం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అబ్దుల్లాపూర్ మెట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక విద్యకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేసిన ఎమ్మెల్యే, ఆధునిక పరిజ్ఞానం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. కంప్యూటర్ విద్య ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందడంతో పాటు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొత్త సాంకేతికతను నేర్చుకుని భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని సూచించారు. రామోజీ ఫౌండేషన్ అందించిన కంప్యూటర్లు విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించేందుకు నిరంతరం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం సాంకేతిక విద్యాభివృద్ధికి దోహదపడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు





